మా కలం.. మీ గళం..
RNI : APTEL/ 2017/74310
# మన గళం
దిన పత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 217 | గురువారం | 12 - 02 - 2026 | పేజీలు: 8 | వెల: 4

## దివస్ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు నివాళులు సమర్పించారు



3లో..



## దేశంలో తొలి సంగీత
# రహదారి

- ‘జయహో’ గీతంతో మార్మోగనున్న ప్రయాణం
- 700 మీటర్ల మేర ప్రత్యేక సంగీత గీతల అమరిక
- రూ.6.21 కోట్ల వ్యయంతో బృహన్ ముంబై మున్సిపల్ సంస్థ చర్య

మన గళం, ముంబై : ముంబై తీర మార్గ ప్రాజెక్టులోని ఒక భాగం దేశంలోనే తొలి సంగీత రహదారిగా రూపుదిద్దుకుంది. నారిమన్ ప్రాంతం నుంచి వర్లి వైపు వెళ్లే మార్గంపై సుమారు 700 మీటర్ల మేర ప్రత్యేక సంగీత గీతలను అమర్చారు. వాహనాలు నిర్దిష్ట వేగంతో ప్రయాణించినప్పుడు రహదారిపై ఏర్పాటుచేసిన గీతల ద్వారా 2 లో..

## అమెరికా ఒత్తిడికి
# కేంద్రం తలొగ్గింది

- వాణిజ్య ఒప్పందం భారత్‌కు నష్టం చేస్తుందన్న విమర్శ
- కృత్రిమ మేధ, డేటా భద్రతపై లోక్‌సభలో ఆందోళన



మన గళం, న్యూఢిల్లీ : అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశ ప్రయోజనాలకు విరుద్ధమని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా లోక్‌సభలో మాట్లాడుతూ, ఈ ఒప్పందం పూర్తిగా అమెరికాకు మేలు చేసేలా ఉందని, భారత్‌కు స్పష్టమైన లాభం కనిపించడం లేదని విమర్శించారు. ప్రపంచంలో వేగంగా మారుతున్న పరిస్థితులను బడ్జెట్ ప్రతిబింబించలేదని అన్నారు. ప్రపంచం కృత్రిమ మేధ యుగంలోకి అడుగుపెడుతోందని, దీనివల్ల భారత 2 లో..



## స్విట్జర్లాండ్‌పై అమెరికా
# టారిఫ్‌ల పెంపు

- 30 శాతం నుంచి 39 శాతానికి సుంకాల పెంపు
- వాణిజ్య మిగులు అంశంపై ట్రంప్ వ్యాఖ్యలు
- స్విస్ నాయకత్వంతో ఫోన్ సంభాషణ వెల్లడి

మన గళం, వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్విట్జర్లాండ్‌పై భారీ టారిఫ్‌లు విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. స్విట్జర్లాండ్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే వస్తు, సేవలపై మొదట 30 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్, అనంతరం దాన్ని 39 శాతానికి పెంచారు. ఈ నిర్ణయం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. టారిఫ్‌ల పెంపుపై మీడియా 2 లో..

## మరో 15 ఏళ్లు ఐక్యంగా ఉంటేనే
# సుస్థిర అభివృద్ధి

- గుజరాత్ తరహా స్థిర పాలన అవసరమని ఆకాంక్ష
- శాసనసభ సమావేశాలను గంభీరంగా తీసుకోవాలని సభ్యులకు సూచన
- కేంద్ర సహకారంతో రాష్ట్రం గాడిన పడిందని వ్యాఖ్య
- నారా చంద్రబాబు నాయుడు



మన గళం, అమరావతి : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి మరో 15 ఏళ్ల పాటు ఐక్యంగా, బలంగా కొనసాగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. అసెంబ్లీ కమిటీ మందిరంలో జరిగిన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. గడిచిన 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు రాకపోవడం శుభపరిణామమని, ఇదే ఐక్యతతో ముందుకు సాగితే గుజరాత్ తరహాలో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఏ స్ఫూర్తితో నిలబడ్డామో అదే ఐక్యతను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. గుజరాత్‌లో భారతీయ జనతా పార్టీ వరుస విజయాలతో స్థిర పాలన కొనసాగుతోందని ఉదాహరణగా పేర్కొన్నారు. రాష్ట్రంలోనూ మూడు పార్టీలు మరో 15 ఏళ్లు 2 లో..

## పాఠశాలల్లో ‘వందేమాతరం’
# తప్పనిసరి

- జాతీయ గీతానికి ముందు జాతీయ గేయం ఆలాపనపై కేంద్ర ఆదేశాలు
- అధికారిక రాష్ట్ర వేడుకల్లోనూ అమలు



మన గళం, న్యూఢిల్లీ : జాతీయ గేయం ‘వందేమాతరం’ ఆలాపనపై కేంద్ర హోం శాఖ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఇకపై ప్రతి పాఠశాలలో జాతీయ గీతం ‘జనగణమన’ పాడే ముందు తప్పనిసరిగా ‘వందేమాతరం’ ఆలపించాలని ఆదేశించింది. బుధవారం విడుదలైన ఆదేశాల ప్రకారం గేయం ఆలపించే సమయంలో అందరూ నిలబడాల్సి ఉంటుంది. గేయంలోని ఆరు చరణాలన్నీ ఆలపించాలని సూచించింది. గతంలో తొలగించబడిన నాలుగు చరణాలను కూడా తిరిగి చేర్చినట్లు పేర్కొంది. అధికారిక రాష్ట్ర వేడుకలు, పౌర సన్మానాలు, జాతీయ పతాకావిష్కరణలు, రాష్ట్రపతి, గవర్నర్లు, మంత్రులు పాల్గొనే కార్యక్రమాల సందర్భంలోనూ ‘వందేమాతరం’ ఆలపన తప్పనిసరి అవుతుంది. అయితే సినిమా థియేటర్లు లేదా న్యూస్ రీల్స్ సందర్భంలో ఈ గేయం ప్లే అయినప్పుడు నిలబడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ‘వందేమాతరం’ ఆలపించేందుకు సుమారు మూడు నిమిషాల పది సెకండ్లు పడుతుందని కేంద్రం 2 లో..

## అసెంబ్లీ ప్రాంగణంలో
## వైఎస్సార్సీపీ నిరసన



- ప్రధాన ప్రతిపక్ష హోదాపై ఆందోళన
- శాంతి భద్రతల అంశంపై చర్చకు డిమాండ్
- నినాదాలతో మార్మోగిన అసెంబ్లీ ప్రాంగణం

2 లో..

## పునర్నిర్మాణ దిశగా రాష్ట్రం
# గాడిన పడుతోంది

- ఆర్థిక పరిమితుల మధ్య సంస్కరణలతో వృద్ధి పథం
- స్థూల రాష్ట్ర ఉత్పత్తి, తలసరి ఆదాయంలో పెరుగుదల
- శ్వేతపత్రాలతో గత దుష్పరిపాలన వెలుగులోకి
- గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ ప్రక్రియ పక్కాగా గాడిన పడిందని గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా శాసన సభ, శాసనమండలి ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత 21 నెలల్లో ప్రభుత్వం మౌలిక సంస్కరణలను పూర్తి చేసి అన్ని రంగాల్లో స్పష్టమైన ఫలితాలు సాధించిందని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మించే 2 లో..


## మీ ఆరోగ్యం మా బాధ్యత





2 లో..

# దేశంలో తొలి సంగీత రహదారి

స్వరాలు వినిపించే విధంగా నిర్మాణం చేపట్టారు. ఈ మార్గంలో ప్రయాణించే వారికి 'జయహో' గీతం వినిపించనుంది. ఈ గీతాన్ని స్వరపరిచినది ప్రముఖ సంగీత దర్శకుడు ఎ ఆర్ రెహమాన్. దేశానికి అంకితం చేసే భావంతో ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ గీతాన్ని ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణాన్ని ఆసక్తికరంగా మార్చడమే కాకుండా వేగ నియంత్రణపై అవగాహన పెంచడమూ లక్ష్యమని వివరించారు.

ఈ కార్యాచరణను బృహన్ ముంబై మున్సిపల్ సంస్థ చేపట్టింది. మొత్తం రూ.6.21 కోట్ల వ్యయంతో ఈ సంగీత రహదారి నిర్మితమైంది. హంగేరీ, జపాన్, దక్షిణ కొరియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాల్లో మాత్రమే ఇలాంటి సంగీత రహదారులు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ సంగీత రహదారిని ప్రారంభించారు. దేశంలో తొలిసారిగా అమలైన ఈ ప్రయోగం ముంబై నగరానికి కొత్త గుర్తింపును తెచ్చిపెట్టనుంది.

# అమెరికా ఒత్తిడికి కేంద్రం తలొగ్గింది: రాహుల్ గాంధీ

ఐటీ రంగం, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఉద్యోగాలకు ప్రమాదం ఏర్పడవచ్చని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కృత్రిమ మేధకు ఇంధనం డేటా అని, భారత యువత మరియు వారి డేటా దేశానికి అతిపెద్ద ఆస్తి అని తెలిపారు. అమెరికా కంపెనీలకు పన్ను రాయితీలు ఇస్తూ, దేశ డేటా భద్రతపై సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అమెరికా సూచనల మేరకే భారత్ చమురు కొనుగోళ్లు, దిగుమతులు నిర్ణయించుకుంటోందని ఆయన ఆరోపించారు. ఒకప్పుడు భారత ఉత్పత్తులపై తక్కువ శాతం పన్ను ఉండగా, ఇప్పుడు అది పెరిగిందని అన్నారు. అమెరికా దిగుమతులు గణనీయంగా పెరిగినప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థకు ఈ ఒప్పందం భరోసా ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు. ప్రసంగం సమయంలో కొన్ని ఇతర అంశాలను ప్రస్తావించడంపై సభలో గందరగోళం నెలకొంది. అధికారపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయగా, సభాధ్యక్షుడు బడ్జెట్ అంశాలకే పరిమితమవ్వాలని సూచించారు. చివరగా కేంద్ర ప్రభుత్వం అమెరికాకు తలొగ్గిందని ఆరోపిస్తూ రాహుల్ గాంధీ తన ప్రసంగాన్ని ముగించారు.

# స్విట్జర్లాండ్‌పై అమెరికా టారిఫ్‌ల పెంపు



ప్రశ్నించగా ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టారిఫ్‌లు ప్రకటించిన తర్వాత తనకు స్విట్జర్లాండ్ నాయకత్వం నుంచి ఫోన్ కాల్ వచ్చిందన్నారు. మొదట స్విస్ ప్రధాని ఫోన్ చేశారని భావించానని, కానీ కరిన్ కెల్లర్-సుట్టర్ మాట్లాడారని వివరించారు. తమ దేశం చిన్నదని, అధిక సుంకాలు విధించవద్దని ఆమె అభ్యర్థించిందని తెలిపారు. దీనికి ప్రతిస్పందనగా అమెరికాతో స్విట్జర్లాండ్‌కు 42 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులు ఉందని తాను వివరించానని ట్రంప్ చెప్పారు. అయినప్పటికీ ఆమె 'మాది చిన్న దేశం' అని పదేపదే ప్రస్తావించిందని, ఆ వ్యాఖ్యలు తనకు నచ్చలేదని తెలిపారు. దాంతోనే సుంకాలను 30 శాతం నుంచి 39 శాతానికి పెంచినట్లు వెల్లడించారు. ఈ టారిఫ్‌ల పెంపు నిర్ణయం ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న దానిపై విశ్లేషకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. అమెరికా-స్విట్జర్లాండ్ మధ్య వాణిజ్య చర్చలు మరింత కఠినతరమయ్యే అవకాశముందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పాఠశాలల్లో 'వందేమాతరం' తప్పనిసరి



వెల్లడించింది. జాతీయ గేయాన్ని అవమానిస్తే గరిష్టంగా మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించింది. 'వందేమాతరం'ను 1875లో రచించిన బంకించంద్ర చట్టోపాధ్యాయ తరువాత 'ఆనంద్ మఠ్' నవలలో భాగంగా చేర్చారు. గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. జాతీయ భావజాలాన్ని మరింత బలపరచాలనే ఉద్దేశంతోనే తాజా మార్గదర్శకాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

# మరో 15 ఏళ్లు ఐక్యంగా ఉంటేనే సుస్థిర అభివృద్ధి



ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లే పరిస్థితి రావాలని, అప్పుడే రాజకీయంగా శాశ్వత స్థిరత్వం సాధ్యమవుతుందని దిశానిర్దేశం చేశారు. శాసనసభ్యులకు స్పష్టమైన సూచనలు చేస్తూ, అసెంబ్లీ సమావేశాలను ప్రతి సభ్యుడు గంభీరంగా తీసుకోవాలని, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సభలో హాజరు కావాలని ఆదేశించారు. సభలో అంశాలపై అర్థవంతమైన చర్చలు జరగాలని, పరస్పర విమర్శలు ఉన్నా వ్యక్తిగత దూషణలకు తావివ్వకూడదని సూచించారు. త్వరలో జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి నియోజకవర్గాల్లో పెండింగ్ పనులను ప్రాధాన్య క్రమంలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం వేగంగా కోలుకుంటోందని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి, పోలవరం వంటి కీలక ప్రాజెక్టులకు నిధులు అందడంతో పనులు పురోగమిస్తున్నాయని తెలిపారు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. విశాఖ ఉక్కు కర్మాగారం విషయంలో కూడా కేంద్రం విధాన మార్పులు చేసి దానికి ఊతమిచ్చిందని వెల్లడించారు.

ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. కూటమి ధర్మానికి కట్టుబడి ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో చూపిన ఐక్యతను కొనసాగిస్తే రాష్ట్ర అభివృద్ధి వేగవంతమవుతుందని పేర్కొన్నారు.

# పునర్నిర్మాణ దిశగా రాష్ట్రం గాడిన పడుతోంది

బాధ్యతను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించారని ఆయన గుర్తుచేశారు. గత కొన్నేళ్ల ఆర్థిక ఒత్తిడి వల్ల ఏర్పడిన అసమతుల్యతలను సరిచేయడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందని తెలిపారు. రుణ భారం తగ్గించి ఆర్థిక వ్యవస్థను స్థిరపరిచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, స్వర్ణాంధ్ర దార్శనికతతో ముందుకు సాగుతున్నామని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పనితీరు మెరుగుపడిందని గవర్నర్ వెల్లడించారు. 2025-26 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం స్థూల రాష్ట్ర ఉత్పత్తి రూ.15.91 లక్షల కోట్ల నుంచి రూ.17.62 లక్షల కోట్లకు పెరిగిందని తెలిపారు. ఇది 10.75 శాతం వృద్ధి రేటును సూచిస్తుందని చెప్పారు. తలసరి ఆదాయం రూ.2.66 లక్షల నుంచి రూ.2.95 లక్షలకు పెరిగిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో 7.83 శాతం, పరిశ్రమల రంగంలో 9.53 శాతం, సేవల రంగంలో 12.94 శాతం వృద్ధి నమోదైందని గణాంకాలతో వెల్లడించారు. గత ప్రభుత్వ కాలంలో జరిగిన దుష్పరిపాలనపై ప్రజలకు వాస్తవాలు తెలియజేయడానికి ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసినట్లు తెలిపారు. ప్రజాధనం దుర్వినియోగం, పోలవరం ప్రాజెక్టు ఆలస్యం, విద్యుత్ రంగం సమస్యలు, సహజ వనరుల వినియోగంలో లోపాలు, మద్యం విధానాల్లో అవకతవకలు, శాంతిభద్రతల క్షీణత, మూడు రాజధానుల ప్రతిపాదన వంటి అంశాలను ఈ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందుంచామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'సూపర్ సిక్స్' హామీల అమలుపై దృష్టి సారించామని, పాలనను పునరుజ్జీవనం నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లామని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని సంపన్నం, ఆరోగ్యకరం, సంతోషకరంగా తీర్చిదిద్దడమే ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ పరివర్తనలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని పిలుపునిస్తూ, ఐక్య లక్ష్యంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని తన ప్రసంగాన్ని ముగించారు.

# అసెంబ్లీ ప్రాంగణంలో వైఎస్సార్సీపీ నిరసన

అమరావతి, ఫిబ్రవరి 11 మన గళం,: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ నినాదాలు చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కుప్పకూలిన అంశంపై ప్రభుత్వం నిలదీయనివ్వడం లేదని వైఎస్సార్సీపీ నేతలు విమర్శించారు. ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో పార్టీ శ్రేణులు నినాదాలతో మార్మోగించారు. ప్రజా సమస్యలపై సభలో మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని కోరారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా జరిగిన ఈ నిరసన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రభుత్వం స్పందన ఎలా ఉంటుందో వేచిచూడాలి.



# మీ ఆరోగ్యం మా బాధ్యత

చిత్తూరు జిల్లా, ఫిబ్రవరి 11 మన గళం,: ఎన్.టి.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'ఎన్.టి.ఆర్ సంజీవని ఉచిత ఆరోగ్య రథం' కార్యక్రమం గ్రామాల వారీగా నిర్వహించబడుతోంది. ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. నిపుణులైన వైద్యులు పాల్గొని వివిధ ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించి అవసరమైన ఔషధాలను ఉచితంగా అందించనున్నారు.

ఈ ఆరోగ్య రథం కార్యక్రమం క్రింది గ్రామాల్లో నిర్వహించబడుతుంది. ఫిబ్రవరి 12న బైరెడ్డిపల్లి మండలంలోని నెల్లిపట్ల గ్రామంలో శిబిరం జరుగుతుంది. ఫిబ్రవరి 13న రామకుప్పం మండలంలోని రాజుపేట గ్రామంలో నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 14న పెద్దపంజాణి మండలంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయబడుతుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ట్రస్ట్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రతి గ్రామంలో ఎక్కువ మంది ప్రజలు పాల్గొని తమ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు ట్రస్ట్ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# మహనీయుడికి ఘన నివాళి







మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్ : మహనీయుడు పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ సమర్పణ దివస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో ఉన్న హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ లో ఉన్న మిని బాంకెట్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భాజపా రాష్ట్ర నాయకుడు అంకాల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ నాగేశ్వరరావు, ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర, డైరెక్టర్ మురళీనాయుడు, నాయకులు శ్రీరాములు యాదవ్, మద్దిలేటిరెడ్డి,ఉల్చాల లక్ష్మణ్ నాయుడు, రామ్ మోహన్ రెడ్డి,జిల్లా మాజీ అధ్యక్షుడు నాగరాజు యాదవ్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని,దీనదయాల్ ఉపాధ్యాయకు ఘన నివాళులు అర్పించారు.

# భూ ఆక్రమణదారులకు హెచ్చరిక



మన గళండోన్ మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన ఎస్సి కాలని సర్వే నంబర్ 848/ట 50 సెంట్ల భూమి ప్రభుత్వానికి సంబంధించినదని ఈ భూమి నందు ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన ప్రైవేటు వ్యక్తుల నుండి కొనడం గాని కానీ అమ్మడం గాని క్రయవిక్రయాలు చేసిన వారు శిక్షార్హులని తహసిల్దార్ పేరిట బోర్డు ఏర్పాటు చేశారు. కొంతమంది ఆక్రమణదారుల నుండి ఎస్సీ కాలనీకి చెందిన ఈ భూమిని అన్యాక్రాంతం కాకుండా తాసిల్దార్ ఉత్తర్వులు ఇవ్వడం సంతోషించదగ్గ విషయమని ధర్మారం ఎస్సీ కాలనీకి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# దివస్ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు నివాళులు సమర్పించారు











మనగళం: భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాలు మరియు కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ గారి సూచనల మేరకు, 11-02-2026 వ తేదీన ఉదయం 07:00 గంటలకు పండిత్ దీనదయల్ ఉపాధ్యాయ గారి సమర్పణ దివస్ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు అంకాలు రెడ్డి గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ నాగేశ్వరరావు గారు ,ప్రోగ్రాం ఇంచార్జీలు నగరూరు రాఘవేంద్ర గారు, శ్రీ రాములు యాదవ్ గారు ఉల్చల లక్ష్మణ నాయుడు గారు మురళి నాయుడు గారు మద్దిలేటి రెడ్డి గారు రామ్ మోహన్ రెడ్డి గారు మాజీ జిల్లా అధ్యక్షులు నాగరాజు యాదవ్ గారు అలాగే జిల్లా నాయకులు ఆ మహనీయునికి నివాళులు సమర్పించారు

ఇట్లు

భారతీయ జనతా పార్టీ
కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి
నారాయణ నాగేశ్వరరావు &
కర్నూలు అసెంబ్లీ ఇంచార్జి
నారాయణ నాగేశ్వరరావు

# శివరాత్రి వేడుకలకు ముస్తాబు



మన గళండోన్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కంచి కామకోటి పీఠానికి చెందిన జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి వారి ఆశీస్సులతో శ్రీ కామాక్షి సమేత అమరలింగేశ్వర స్వామి దేవస్థానం ముస్తాబు అవుతోంది. స్థానిక కొండపేటలోని చాకి రేవు మిట్ట దగ్గర వెలసిన అమరలింగేశ్వర దేవస్థానంలో 15 తేది ఆదివారం నుండి 17వ తేది మంగళవారం వరకు అభిషేకాలు, అల్పాహార వితరణ, మహా మంగళ హారతి నిర్వహించబడతాయని అమరలింగేశ్వర స్వామి స్వచ్ఛంద సేవా కార్యకర్తలు మరియు శ్రీ మాణిక్య ప్రభు సేవా సమితి కార్యవర్గ సభ్యులు తెలిపారు

# శ్రీశైలానికి వచ్చే భక్తులకు మెరుగైన ఏర్పాట్లు

- దర్శనానికి వచ్చే భక్తులు సంయమనం పాటించాలి
- జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా





మనగళం శ్రీశైలం : శ్రీశైల బ్రహ్మోత్సవాల సందర్భంగా క్షేత్రానికి వచ్చే భక్తుల కోసం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం శ్రీశైలం కమాండ్ కంట్రోల్ రూంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం సమన్వయంతో దేవాదాయ, అటవీ, పోలీసు, రెవెన్యూ తదితర శాఖలు సమగ్ర చర్యలు చేపట్టాయని తెలిపారు. ఈ ఏడాది కాలినడకన వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. నిన్న ఒక్కరోజే స్వామి, అమ్మవార్లను సుమారు 71 వేల మంది భక్తులు దర్శించుకున్నారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం స్పర్శ దర్శనం, అలంకార దర్శనం కోసం వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పర్శ దర్శనానికి కొంత సమయం ఎక్కువగా, అలంకార దర్శనం తక్కువ సమయంలో పూర్తవుతుందని చెప్పారు. అధిక రద్దీ కారణంగా దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టే అవకాశం ఉన్నందున భక్తులు సహనంతో వ్యవహరించాలని సూచించారు. శ్రీశైలం క్షేత్రానికి వచ్చే ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక భావనతో దర్శనానికి వస్తారని, అదే భక్తి భావాన్ని దర్శనం పూర్తయ్యే వరకు కొనసాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే క్షేత్ర పరిశుభ్రతను కాపాడేందుకు భక్తులు ఉపయోగించిన ఆహార పదార్థాల అవశేషాలు, ప్లాస్టిక్ వస్తువులను తప్పనిసరిగా డస్ట్‌బిన్స్‌లో వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల సహకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రవాణా సౌకర్యం కోసం అదనంగా 460 బస్సులు నడుపుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ఇతర శైవ క్షేత్రాల్లో కూడా ఇదే తరహా ఏర్పాట్లు చేపట్టామని, మహానంది క్షేత్రంలో శివరాత్రి సందర్భంగా సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

## శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

మనగళం శ్రీశైలం : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సుల ఫ్రీక్వెన్సీ, రాకపోకల సమయాలు, వివిధ ప్రాంతాలకు బయలుదేరే బస్సుల షెడ్యూల్ తదితర అంశాలపై ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో బస్సులు సమయపాలన పాటిస్తున్నాయా లేదా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతున్నాయా అన్న విషయాలను ప్రయాణికులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి తెలుసుకున్నారు. భక్తులకు స్పష్టమైన సమాచారం అందించేందుకు బస్టాండ్‌లో సమర్థవంతమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి, ఏ బస్సు ఏ ప్లాట్‌ఫారమ్ వద్దకు వస్తుందో, ఏ సమయానికి బయలుదేరుతుందో నిరంతరం ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రద్దీ సమయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, భక్తులు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. అలాగే ప్రయాణికులకు కూర్చునే సదుపాయాలు తగినంతగా ఉన్నాయా లేదా, పారిశుధ్య పరిస్థితి ఎలా ఉందో, టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా జరుగుతోందా లేదా అన్న విషయాలను పరిశీలించారు. బస్టాండ్‌లో ఫ్యాన్లు సక్రమంగా పనిచేయాలనీ, త్రాగునీటి సదుపాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా, అవసరమైతే అదనపు బస్సులు



నడపాలని, రాత్రి వేళల్లో కూడా సేవలను బలోపేతం చేయాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు.




## శ్రీశైలంలో ప్రశాంతంగా, సౌలభ్యంగా స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు .....

మనగళం శ్రీశైలం : బ్రహ్మోత్సవాల ప్రారంభం నుండి ఇప్పటివరకు 1,95,555 మంది దర్శనం చేసుకోగా వారిలో శివ స్వాములు 50,504 మంది ఉన్నారు. భక్తులు అసత్య ప్రచారాలు అపోహలు నమ్మవద్దు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలి. పరిస్థితిని క్షుణ్ణంగా తెలుసుకొని ప్రచారం చేయాలని విజ్ఞప్తి. నంద్యాల జిల్లాలోని శ్రీశైలం నందు జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో శ్రీ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తుల రద్దీ రోజు రోజుకి పెరుగుతూ ఉంది. కావున భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దేవస్థానం వారు భక్తుల అవసరాల దృశ్య సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందుకు తగ్గట్టుగా పోలీసు శాఖ నుండి బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. కావున భక్తులు తొందరపడకుండా సంయమనం పాటిస్తూ పోలీసువారి సూచనలను అనుసరిస్తూ దైవదర్శనం చేసుకోవాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రారంభం నుంచి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని ఇప్పటివరకు 1,95,555 మంది భక్తులు దర్శించుకోగా వారిలో 50,504 మంది శివ స్వాములు దర్శనం చేసుకోవడం జరిగింది.

వివరాలు


08 వ తేదీన ఆదివారం రోజున 45,360 మంది దర్శనం చేసుకోగా వారిలో శివ స్వాములు 7,000 మంది ఉన్నారు.

09 వ తేదీ సోమవారం రోజున 49,015 మంది దర్శనం చేసుకోగా వారిలో 15,600 మంది శివ స్వాములు ఉన్నారు

10 వ తేదీ మంగళవారం రోజున 70,930 మంది దర్శనం చేసుకోగా అందులో 22,424 మంది శివ స్వాములు ఉన్నారు.

11 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 01 గంటల వరకు సుమారు 30,250 మంది దర్శనం చేసుకోగా వారిలో 5,480 మంది శివ స్వాములు ఉన్నారు.

శ్రీశైలంలో ప్రశాంత వాతావరణంలో



బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. భక్తుల అనూహ్య రద్దీ కారణంగా కొన్ని చిన్నపాటి ఘటనలు చోటు చేసుకున్నాయి. స్వామి, అమ్మవార్ల దర్శనానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది. బ్రహ్మోత్సవాలపై సామాజిక మాధ్యమాల వేదికగా అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## కాణిపాక దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ





మనగళం శ్రీశైలం : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, కాణిపాకం వారు ఈ రోజు ( 11.02.2026) ఉదయం శ్రీస్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. కాణిపాక దేవస్థానం తరుపున ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ మణినాయుడు, కార్యనిర్వహణాధికారి కె. పెంచలకిషోర్, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి ఈ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండితులు, శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం కాణిపాక దేవస్థాన అధికారులు, అర్చకులు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాలలో శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకోవడం వలన ఎంతో ఆధ్యాత్మికానుభూతి కలిగిందన్నారు. కాణిపాక దేవస్థానం తరుపున శివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు.

## ఓబులాపురం మిట్ట వద్ద వైభవంగా కాశిరెడ్డి నాయన మహోత్సవం

మన గళండోన్ మండలంలోని ఓబులాపురం మెట్ట దగ్గర వెలసిన కాశిరెడ్డి నాయన 21వ ఆరాధన మహోత్సవాలు అంగరంగ వైభవంగా కాశిరెడ్డి నాయన కమిటి సభ్యులు, పెద్దలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. మంగళవారం గణపతి పూజతో ప్రారంభమైన వేడుకలు బుధవారం తీర్థ ప్రసాద వినియోగాలలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఎద్దుల పోటీలు తిలకించేందుకు పలు గ్రామాల నుండి రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి తిలకించారు. ఈ సందర్భంగా కోలాటం, దాండియా నిర్వహించారు.కాశిరెడ్డి నాయన కమిటీ వారిచే గుండు పందెం పోటీ లో పలువురు పాల్గొన్నారు. ఈ పందెంలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ 3000, రెండవ బహుమతి రూ 2000, మూడు 1000, నాల్గవ బహుమతి రూ500 అందజేశారు. కాశిరెడ్డి నాయన భక్త బృందం



గ్రామాల నుంచి భారీగా తరలి వచ్చిన భక్తులకు అన్ని సదుపాయాలకు కల్పించారు.



## శ్రీశైలంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

మనగళం శ్రీశైలం : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలానికి నడకదారిన భారీగా తరలివస్తున్న భక్తులకు అందిస్తున్న వైద్య సేవలపై నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారు బుధవారం శ్రీశైలంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నడకదారిన పాదయాత్ర ద్వారా చేరుకున్న భక్తులకు అందిస్తున్న వైద్య చికిత్సలు, అత్యవసర సేవలు, ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) సదుపాయాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు మరియు అస్వస్థతకు గురైన భక్తుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యక్షంగా ఆరా తీశారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కల్పించిన పడకల సదుపాయం, తాగునీటి ఏర్పాటు, విశ్రాంతి గదులు, శుభ్రత నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఔషధాల లభ్యత, అత్యవసర మందుల నిల్వలు,



అవసరమైన వైద్య పరికరాల అందుబాటు పరిస్థితిపై వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బంది హాజరు, డ్యూటీ చార్ట్, రోగుల నమోదు విధానం తదితర పరిపాలనా అంశాలను కూడా కలెక్టర్ సమీక్షించారు. భక్తులకు సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. సేవలలో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ



కొనసాగించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతి భక్తుడికి అవసరమైన వైద్య సహాయం తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పాదయాత్ర ద్వారా వచ్చే భక్తుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## తక్షణ ఆనందాల కోసం దీర్ఘకాల విలువలకు దూరం

ఆధునిక ప్రపంచం మనిషికి ఎన్నో సౌకర్యాలు అందించింది. ఒక క్లిక్‌తో సమాచారం, క్షణాల్లో వినోదం, వెంటనే కొనుగోలు, త్వరిత ఫలితాలు ఇవన్నీ మన జీవన విధానాన్ని పూర్తిగా మార్చేశాయి. ఈ వేగం సౌకర్యాన్ని ఇచ్చినా, అదే వేగం మన ఆలోచనలను కూడా ప్రభావితం చేస్తోంది. ఎదురు చూడలేని తత్వం పెరుగుతోంది. తక్షణ సంతృప్తి పొందాలనే ఆతురత జీవితానికి కేంద్రంగా మారుతోంది. ఈ క్రమంలో మనం క్రమంగా కోల్పోతున్నది దీర్ఘకాల విలువలేనా అన్న ప్రశ్న ఆలోచనాత్మకంగా నిలుస్తోంది. ఒకప్పుడు విజయానికి ఓర్పు అవసరం. సంబంధాలకు సమయం అవసరం. లక్ష్యాలకు కష్టపడటం సహజం. ఇప్పుడు మాత్రం వెంటనే ఫలితం రావాలని ఆశించడం పెరిగింది. క్షణిక ఆనందం కోసం తీసుకునే నిర్ణయాలు, తాత్కాలిక సంతోషం కోసం చేసే రాజీలు శాశ్వత విలువలను దెబ్బతీస్తున్నాయి. మనసు కోరిన వెంటనే అందుబాటులోకి వచ్చే ప్రపంచం మనలో సహనాన్ని తగ్గిస్తోంది. ఈ సహనం కోల్పోతే, సంబంధాలు, లక్ష్యాలు, జీవితం అన్నీ అస్థిరంగా మారే ప్రమాదం ఉంది. సంబంధాల విషయంలో ఈ మార్పు మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు కుటుంబం అనేది ఓర్పు, పరస్పర గౌరవం, అర్థం చేసుకోవడంపై నిలబడేది. ఇప్పుడు చిన్న అపార్థం కూడా పెద్ద దూరానికి దారి తీస్తోంది. క్షణిక కోపం, తక్షణ భావోద్వేగం ఆధారంగా తీసుకునే నిర్ణయాలు శాశ్వత అనుబంధాలను విచ్ఛిన్నం చేస్తున్నాయి. సంబంధాలు కష్టమైనవని భావించి, సులభ మార్గాన్ని ఎంచుకోవడం పెరుగుతోంది. ఇది కుటుంబ వ్యవస్థకు సవాలుగా మారుతోంది.వినియోగ సంస్కృతి ఈ పరిస్థితిని మరింత బలపరుస్తోంది. అవసరానికి మించిన కొనుగోళ్లు, సామాజిక పోలికలు, ఇతరుల జీవితాలతో తులన మనలో అసంతృప్తిని పెంచుతున్నాయి. ఉన్నదాన్ని ఆస్వాదించకుండా, మరింత కావాలనే తాపత్రయం పెరుగుతోంది. ఈ తపన సంతృప్తిని తగ్గిస్తోంది. కృతజ్ఞత, మితవ్యయం, పరిమిత జీవన శైలి వంటి విలువలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ఆనందం అనేది వస్తువులతో కొలవబడే స్థితికి చేరుకుంటోంది. పిల్లలు, యువత ఈ మార్పుల మధ్య పెరుగుతున్నారు. తక్షణ ఫలితాల ప్రపంచంలో వారు ఎదురు చూడడం నేర్చుకోవడం కష్టమవుతోంది. కష్టపడి సాధించడమే విజయం అన్న భావన కంటే, సులభంగా పొందడమే ఆనందమన్న భావన పెరుగుతోంది. దీర్ఘకాల లక్ష్యాలకు కట్టుబడి ఉండే సామర్థ్యం తగ్గిపోతే, భవిష్యత్తు సమాజం స్థిరత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. ఓర్పు, క్రమశిక్షణ, కష్టానికి గౌరవం ఇవన్నీ చిన్నప్పటినుంచే నేర్పాల్సిన విలువలు. తక్షణ ఆనందం తప్పు కాదు. జీవితం సంతోషంగా ఉండాలి. కానీ ఆ ఆనందం కోసం శాశ్వత విలువలను త్యాగం చేయడం సమంజసం కాదు. ఓర్పు లేకపోతే ప్రేమ నిలబడదు. క్రమశిక్షణ లేకపోతే విజయం నిలబడదు. నిబద్ధత లేకపోతే సంబంధాలు నిలబడవు. దీర్ఘకాల దృష్టి లేకపోతే సమాజం దిశ కోల్పోతుంది. సమాజం ఈ సత్యాన్ని గుర్తించాల్సిన సమయం వచ్చింది. వేగం అవసరం, కానీ దిశ కూడా అవసరం. ఆనందం కావాలి, కానీ విలువలతో కూడిన ఆనందం కావాలి. కుటుంబాల్లో సంభాషణలు పెరగాలి. పిల్లలకు ఎదురుచూడడం నేర్పాలి. తక్షణ సంతోషం కంటే శాశ్వత సంతృప్తి గొప్పదని తెలియజేయాలి. వ్యక్తిగత జీవితంలోనూ, సామాజిక జీవితంలోనూ సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉంది. మొత్తంగా తక్షణ ఆనందాల కోసం దీర్ఘకాల విలువలను కోల్పోవడం ఒక మౌన సంక్షోభంగా మారుతోంది. సౌకర్యం పెరిగింది, కానీ సహనం తగ్గింది. వస్తువులు పెరిగాయి, కానీ సంతృప్తి తగ్గింది. ఈ విరోధాభాసాన్ని సరిచేసుకోవడం సమాజానికి అత్యవసరం. ఆనందం తాత్కాలికం కావచ్చు, కానీ విలువలు శాశ్వతం. ఆ శాశ్వత విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగినప్పుడే జీవితం నిజమైన అర్థాన్ని పొందుతుంది.ఆధునిక ప్రపంచం మనిషికి ఎన్నో సౌకర్యాలు అందించింది. ఒక క్లిక్‌తో సమాచారం, క్షణాల్లో వినోదం, వెంటనే కొనుగోలు, త్వరిత ఫలితాలు ఇవన్నీ మన జీవన విధానాన్ని పూర్తిగా మార్చేశాయి. ఈ వేగం సౌకర్యాన్ని ఇచ్చినా, అదే వేగం మన ఆలోచనలను కూడా ప్రభావితం చేస్తోంది. ఎదురు చూడలేని తత్వం పెరుగుతోంది. తక్షణ సంతృప్తి పొందాలనే ఆతురత జీవితానికి కేంద్రంగా మారుతోంది. ఈ క్రమంలో మనం క్రమంగా కోల్పోతున్నది దీర్ఘకాల విలువలేనా అన్న ప్రశ్న ఆలోచనాత్మకంగా నిలుస్తోంది. ఒకప్పుడు విజయానికి ఓర్పు అవసరం. సంబంధాలకు సమయం అవసరం. లక్ష్యాలకు కష్టపడటం సహజం. ఇప్పుడు మాత్రం వెంటనే ఫలితం రావాలని ఆశించడం పెరిగింది. క్షణిక ఆనందం కోసం తీసుకునే నిర్ణయాలు, తాత్కాలిక సంతోషం కోసం చేసే రాజీలు శాశ్వత విలువలను దెబ్బతీస్తున్నాయి. మనసు కోరిన వెంటనే అందుబాటులోకి వచ్చే ప్రపంచం మనలో సహనాన్ని తగ్గిస్తోంది. ఈ సహనం కోల్పోతే, సంబంధాలు, లక్ష్యాలు, జీవితం అన్నీ అస్థిరంగా మారే ప్రమాదం ఉంది. సంబంధాల విషయంలో ఈ మార్పు మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు కుటుంబం అనేది ఓర్పు, పరస్పర గౌరవం, అర్థం చేసుకోవడంపై నిలబడేది. ఇప్పుడు చిన్న అపార్థం కూడా పెద్ద దూరానికి దారి తీస్తోంది. క్షణిక కోపం, తక్షణ భావోద్వేగం ఆధారంగా తీసుకునే నిర్ణయాలు శాశ్వత అనుబంధాలను విచ్ఛిన్నం చేస్తున్నాయి. సంబంధాలు కష్టమైనవని భావించి, సులభ మార్గాన్ని ఎంచుకోవడం పెరుగుతోంది. ఇది కుటుంబ వ్యవస్థకు సవాలుగా మారుతోంది. వినియోగ సంస్కృతి ఈ పరిస్థితిని మరింత బలపరుస్తోంది. అవసరానికి మించిన కొనుగోళ్లు, సామాజిక పోలికలు, ఇతరుల జీవితాలతో తులన మనలో అసంతృప్తిని పెంచుతున్నాయి. ఉన్నదాన్ని ఆస్వాదించకుండా, మరింత కావాలనే తాపత్రయం పెరుగుతోంది. ఈ తపన సంతృప్తిని తగ్గిస్తోంది. కృతజ్ఞత, మితవ్యయం, పరిమిత జీవన శైలి వంటి విలువలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ఆనందం అనేది వస్తువులతో కొలవబడే స్థితికి చేరుకుంటోంది. పిల్లలు, యువత ఈ మార్పుల మధ్య పెరుగుతున్నారు. తక్షణ ఫలితాల ప్రపంచంలో వారు ఎదురు చూడడం నేర్చుకోవడం కష్టమవుతోంది. కష్టపడి సాధించడమే విజయం అన్న భావన కంటే, సులభంగా పొందడమే ఆనందమన్న భావన పెరుగుతోంది. దీర్ఘకాల లక్ష్యాలకు కట్టుబడి ఉండే సామర్థ్యం తగ్గిపోతే, భవిష్యత్తు సమాజం స్థిరత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. ఓర్పు, క్రమశిక్షణ, కష్టానికి గౌరవం ఇవన్నీ చిన్నప్పటినుంచే నేర్పాల్సిన విలువలు. తక్షణ ఆనందం తప్పు కాదు. జీవితం సంతోషంగా ఉండాలి. కానీ ఆ ఆనందం కోసం శాశ్వత విలువలను త్యాగం చేయడం సమంజసం కాదు. ఓర్పు లేకపోతే ప్రేమ నిలబడదు. క్రమశిక్షణ లేకపోతే విజయం నిలబడదు. నిబద్ధత లేకపోతే సంబంధాలు నిలబడవు. దీర్ఘకాల దృష్టి లేకపోతే సమాజం దిశ కోల్పోతుంది. సమాజం ఈ సత్యాన్ని గుర్తించాల్సిన సమయం వచ్చింది. వేగం అవసరం, కానీ దిశ కూడా అవసరం. ఆనందం కావాలి, కానీ విలువలతో కూడిన ఆనందం కావాలి. కుటుంబాల్లో సంభాషణలు పెరగాలి. పిల్లలకు ఎదురుచూడడం నేర్పాలి. తక్షణ సంతోషం కంటే శాశ్వత సంతృప్తి గొప్పదని తెలియజేయాలి. వ్యక్తిగత జీవితంలోనూ, సామాజిక జీవితంలోనూ సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉంది. మొత్తంగా తక్షణ ఆనందాల కోసం దీర్ఘకాల విలువలను కోల్పోవడం ఒక మౌన సంక్షోభంగా మారుతోంది. అర్థాన్ని పొందుతుంది.

# శ్రీశైలం చేరుతున్న భక్తులకు కల్పించిన సౌకర్యాలపై సమగ్ర పర్యవేక్షణ







మనగళం శ్రీశైలం : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కూర్చొని క్యూలైన్లు, ట్రాఫిక్ నిర్వహణ, దర్శనాల ఏర్పాట్లు, అన్నదాన భోజనాల వసతులు, పార్కింగ్ ప్రదేశాలు, నడకదారి భక్తుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక విశ్రాంతి కేంద్రాలు, తాగునీరు, వైద్య శిబిరాలు తదితర సదుపాయాలను సిసి కెమెరాల ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ముఖ్యంగా తొక్కిసలాటకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో దర్శనాలు జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నడకదారిలో వచ్చే భక్తులకు ప్రత్యేక వైద్య బృందాలు, మొబైల్ అంబులెన్సులు, తాగునీటి సదుపాయాలు, శుచితా ఏర్పాట్లు, భద్రతా చర్యలు పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని వాహనాలను నియంత్రిత పార్కింగ్ ప్రదేశాలకు మళ్లిస్తున్నామని, భక్తులు పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. క్యూలైన్లలో తొందరపడకుండా, చిన్నపిల్లలు మరియు వృద్ధులను ప్రత్యేక శ్రద్ధతో చూసుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఎక్కువసేపు ఎండలో నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తగినంత తాగునీరు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన పక్షంలో వెంటనే భద్రతా సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్కులు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ వ్యవస్థలను వినియోగించుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా తక్షణ స్పందన కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి, భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు.

# వినియోగదారుల భద్రతకు ఎయిర్‌టెల్ కొత్త సౌకర్యం




హైదరాబాద్ ఫిబ్రవరి 11 ,మనగళం :డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో బ్యాంకింగ్ మోసాలు కూడా అధికమవుతున్నాయి. ఫోన్ కాల్స్, సందేశాలు, లింకుల ద్వారా అమాయకులను మోసం చేసి వారి ఖాతాల్లోని డబ్బును కాజేసే ఘటనలు తరచూ వెలుగుచూస్తున్నాయి. ముఖ్యంగా ఒకసారి వినియోగించే సంకేత సంఖ్యను చెప్పాలని, ఖాతా వివరాలను నవీకరించాలంటూ వచ్చే కాల్స్ కారణంగా అనేక మంది నష్టపోతున్నారు.

ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వినియోగదారుల భద్రత కోసం ఎయిర్‌టెల్ సంస్థ కొత్త సాంకేతిక సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. ఈ సౌకర్యం ద్వారా మోసపూరిత కాల్స్ వచ్చిన వెంటనే గుర్తించి వినియోగదారులను ముందుగానే అప్రమత్తం చేస్తుంది. అనుమానాస్పద కాల్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక అందుతుంది. మోసగాళ్లు “మీ ఖాతా నిలిపివేయబడుతుంది”, “డబ్బు తిరిగి ఇవ్వాలి”, “ఖాతా వివరాలు పూర్తి చేయాలి” అంటూ భయపెట్టి సంకేత సంఖ్యలు తెలుసుకుని ఖాతాలను ఖాళీ చేస్తున్న ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ తరహా మోసాలను అడ్డుకోవడంలో ఈ సాంకేతిక సౌకర్యం కీలకంగా మారనుందని సంస్థ పేర్కొంది. నెట్‌వర్క్ స్థాయిలో పనిచేసే ఈ వ్యవస్థ ద్వారా వినియోగదారులు ముందుగానే అప్రమత్తమై మోసగాళ్ల బారిన పడకుండా ఉండే అవకాశం పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పుదుచ్చేరిలో ఉగ్రవాద వ్యతిరేక విన్యాసాలు

పుదుచ్చేరి, ఫిబ్రవరి 11 మనగళం: చెన్నైకి చెందిన 27 ప్రత్యేక కమాండో బృందం పుదుచ్చేరిలో ఫిబ్రవరి 9 నుంచి 11 వరకు ఉగ్రవాద వ్యతిరేక విన్యాసాలు నిర్వహించింది. ఈ విన్యాసాలు భారత వాయుసేన, పుదుచ్చేరి పోలీసుల సమన్వయంతో చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 150కు పైగా కమాండోలు ఈ విన్యాసాల్లో పాల్గొన్నారు. సంయుక్త సిద్ధత, పరస్పర అనుసంధానం సామర్థ్యాన్ని పరీక్షించుకోవడమే ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. హెలికాప్టర్ కార్యకలాపాలు, భవనాల పైకప్పులపై దిగుబడి సాధన, నగర ప్రాంతాల్లో కచ్చితమైన యుద్ధ విన్యాసాలు నిర్వహించారు. విపత్తు పరిస్థితులు లేదా ఉగ్రవాద ముప్పు ఏర్పడిన సందర్భాల్లో వేగంగా స్పందించేందుకు దళాల మధ్య సమన్వయం బలోపేతం చేయడం ఈ విన్యాసాల ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు పేర్కొన్నారు. ఇలాంటి సంయుక్త సాధనల ద్వారా భద్రతా దళాల సిద్ధత మరింత మెరుగుపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# డావ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ ఆహ్వానము




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలం పరిధిలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సప్పోగు నాగేష్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్త సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దుమ్ము చిన్న మాదిగ హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి దుమ్ము చిన్న మాదిగ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ న అణగారిన దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న పురస్కార గ్రహీత, రిజర్వేషన్ల ప్రధాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అనే మహానుభావుడు ఈ దేశంలో సామాన్య దళిత కుటుంబంలో జన్మించి, ప్రపంచంలోనే అత్యంత ఉన్నత విద్యనభ్యసించి, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం లో పట్టా పొంది, ఈ దేశంలో న్యాయశాఖ మంత్రిగా, పార్లమెంటరీయన్ పని చేసి, నేటి నూట ముప్పై కోట్ల మంది కి భారతీయుల కు దిక్సూచిగా నిలిచిన భారత రాజ్యాంగ రూపకల్పన కు డ్రాఫ్టింగ్ కమిటీ కి ఛైర్మన్ గా వ్యవహరించి నేటి ఎస్సీ, ఎస్టీ బీసీ, వర్గాల రిజర్వేషన్లకు రూపకల్పన చేసిన మహనీయుడు మన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న రాబోతున్నారు పెద్ద ఎత్తున కోడుమూరు నియోజవర్గం నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అన్నారు ఈ కార్యక్రమంలో రమేషు, రాజా యోహాను, ఇశ్రాయేలు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల లాభాలకు బ్రేక్...



ముంబై, ఫిబ్రవరి 11, మన గళం : దేశీయ స్టాక్ మార్కెట్లలో మూడు రోజులుగా కొనసాగిన లాభాల ర్యాలీకి బుధవారం బ్రేక్ పడింది. కీలక ద్రవ్యోల్బణ (సీపీఐ) గణాంకాలు వెలువడనున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించడంతో సూచీలు రోజంతా లాభనష్టాల మధ్య ఊగిసలాడి చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. మార్కెట్లో స్పష్టమైన దిశ లేకపోవడంతో మిశ్రమ ధోరణి కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 40 పాయింట్లు తగ్గి 84,233 వద్ద ముగిసింది. అయితే నిఫ్టీ 18 పాయింట్లు లాభపడి 25,953 వద్ద స్థిరపడింది. బ్రాడర్ మార్కెట్లు కూడా పెద్దగా మార్పులు లేకుండా ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.03 శాతం, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.02 శాతం స్వల్ప లాభాలు నమోదు చేశాయి. బీఎస్ఈలో 1,701 షేర్లు లాభపడగా, 2,259 షేర్లు నష్టాల్లో ముగియడంతో మార్కెట్ బ్రెడ్త్ నెగిటివ్‌గా నమోదైంది.

రంగాల వారీగా చూస్తే ఐటీ, ప్రైవేట్ బ్యాంకింగ్ షేర్లపై ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ ఐటీ సూచీ 1.76 శాతం పడిపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. మరోవైపు ఆటో, ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ రంగాలు లాభాల్లో నిలిచాయి. నిఫ్టీ ఆటో 1.30 శాతం, ఫార్మా 1.01 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ 1.03 శాతం చొప్పున పెరిగాయి. కరెన్సీ మార్కెట్లో రూపాయి స్వల్పంగా బలహీనపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 0.13 పైసలు తగ్గి 90.68 వద్ద ట్రేడైంది. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు, పెరుగుతున్న ముడిచమురు ధరలు రూపాయిపై ఒత్తిడిని పెంచుతున్నాయని విశ్లేషకులు తెలిపారు. మార్కెట్‌కు స్పష్టమైన దిశానిర్దేశం లభించే వరకు సూచీలు పరిమిత శ్రేణిలోనే కదలాడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బ్యాంక్ నిఫ్టీ 60,750 వద్ద ముగియగా, 60,500 స్థాయి కీలక మద్దతుగా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

## ఎట్టకేలకు తగ్గిన గోల్డ్ ధర..



హైదరాబాద్ ఫిబ్రవరి 11 ,మన గళం : దేశీయ మార్కెట్లో బంగారం ధరలు మరోసారి పెరుగుదల దిశగా కదులుతున్నాయి. వరుసగా మూడో రోజు కూడా పసిడి ధరలు ఎగబాకడంతో కొనుగోలుదారుల్లో ఆందోళన నెలకొంది. ఇటీవల స్వల్పంగా తగ్గి ఊరట కల్పించిన బంగారం ధరలు, ఇప్పుడు మళ్లీ పెరగడం గమనార్హం. ఈ మూడు రోజుల్లోనే తులం బంగారం ధర దాదాపు రూ.5 వేల వరకు పెరగడం మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే వెండి ధర మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు స్వల్పంగా తగ్గినా, దేశీయంగా మాత్రం పెరుగుదల కొనసాగుతోంది. గ్లోబల్ మార్కెట్లలో కొనసాగుతున్న అనిశ్చిత పరిస్థితులు, పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా బంగారాన్ని ఎంచుకోవడం వంటి కారణాలతో డిమాండ్ పెరిగి ధరలపై ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు వివాహాల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం కొనుగోళ్లు పెరిగే అవకాశముండటంతో ధరలు మరింత ఎగసే పరిస్థితి కనిపిస్తోంది.

ఫిబ్రవరి 11 ఉదయం నాటికి హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.800 పెరిగి తులం రూ.1,45,550కు చేరింది. అలాగే 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.870 పెరిగి రూ.1,58,780 వద్ద ట్రేడవుతోంది. వరుస పెరుగుదలతో బంగారం ధరలు మళ్లీ ఆల్‌టైమ్ హై స్థాయికి చేరువవుతున్నాయి.

ఇక వెండి ధరలో మాత్రం మార్పులు కనిపించలేదు. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి ధర రూ.3 లక్షల వద్ద స్థిరంగా ఉంది. అంతర్జాతీయంగా వెండి ధరలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో, రానున్న రోజుల్లో దేశీయ మార్కెట్లో కూడా వెండి ధరలు తగ్గే అవకాశముందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. గమనిక: బులియన్ మార్కెట్ ధరలు రోజంతా మారుతూ ఉంటాయి. కొనుగోలు చేసే ముందు స్థానికంగా తాజా ధరలు తెలుసుకోవడం మంచిది.

## టెక్ చరిత్రలో అరుదైన ఘట్టం.. వందేళ్ల బాండ్ జారీ చేసిన గూగుల్




అమెరికా ఫిబ్రవరి 11,మన గళం : టెక్నాలజీ ప్రపంచంలో అరుదుగా జరిగే నిర్ణయంతో గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ ఇంక్ మరోసారి వార్తల్లో నిలిచింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో తన ఆధిపత్యాన్ని మరింత బలపర్చుకునే లక్ష్యంతో కంపెనీ భారీ స్థాయిలో నిధుల సమీకరణ చేపట్టి, వందేళ్ల కాలపరిమితితో 'సెంచరీ బాండ్' జారీ చేయడం గ్లోబల్ మార్కెట్లలో సంచలనంగా మారింది. ఆల్ఫాబెట్ ఫిబ్రవరి 9, 10 తేదీల్లో జరిగిన బాండ్ జారీ ద్వారా కేవలం 24 గంటల్లోనే సుమారు 32 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. అమెరికా మార్కెట్‌లో 20 బిలియన్ డాలర్లు, బ్రిటన్‌లో 5.5 బిలియన్ పౌండ్లు, స్విస్ మార్కెట్‌లో 3.055 బిలియన్ ఫ్రాంకుల రూపంలో బాండ్లు విక్రయించబడినట్లు కంపెనీ వెల్లడించింది. ఇందులో భాగంగా ఒక బిలియన్ పౌండ్ల విలువైన 100 ఏళ్ల బాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 1990ల తర్వాత ఒక ప్రధాన టెక్ సంస్థ ఇంత సుదీర్ఘ కాలపరిమితితో బాండ్ జారీ చేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఏఐ రంగంలో పెరుగుతున్న పోటీ నేపథ్యంలో జెమినీ మోడల్ అభివృద్ధి, క్లౌడ్ సేవల విస్తరణ, భారీ డేటా సెంటర్ల నిర్మాణం వంటి ప్రాజెక్టుల కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు ఆల్ఫాబెట్ తెలిపింది. 2026లో సుమారు 185 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇది గత ఏడాదితో పోలిస్తే గణనీయమైన పెరుగుదలగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆల్ఫాబెట్ బాండ్లకు ఇన్వెస్టర్ల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. అమెరికా డాలర్ బాండ్ల కోసం 100 బిలియన్ డాలర్లకు పైగా ఆర్డర్లు రావడం, సెంచరీ బాండ్‌కు కూడా భారీ డిమాండ్ కనిపించడం కంపెనీపై ఉన్న దీర్ఘకాలిక నమ్మకాన్ని సూచిస్తోంది. సాధారణంగా ప్రభుత్వాలు లేదా స్థిరమైన ఆదాయం ఉన్న సంస్థలే ఇలాంటి దీర్ఘకాలిక బాండ్లను జారీ చేస్తాయని, ఇప్పుడు టెక్ కంపెనీపై కూడా ఇన్వెస్టర్లు అదే స్థాయి విశ్వాసం చూపించడం ఏఐ భవిష్యత్తుపై ఉన్న ఆశలను ప్రతిబింబిస్తోందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే టెక్నాలజీ రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో వందేళ్ల కాలపరిమితితో పెట్టుబడులు పెట్టడం ఎంతవరకు సురక్షితం అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ భారీ రుణ సమీకరణ ద్వారా ఆల్ఫాబెట్ తన భవిష్యత్ వ్యూహాన్ని పూర్తిగా ఏఐ చుట్టూ కేంద్రీకరించినట్లు స్పష్టమైందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## మారనున్న ఇన్‌కమ్ టాక్స్ రూల్స్.. సిటీ ఉద్యోగులకు ఊరట




బెంగళూరు ఫిబ్రవరి 11,మన గళం : దేశంలోని ప్రధాన నగరాల్లో నివసిస్తున్న ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఉపశమనం కలిగించే దిశగా ఆదాయపు పన్ను నిబంధనల్లో మార్పులు చేయాలని యోచిస్తోంది. ముఖ్యంగా బెంగళూరు, హైదరాబాద్, పూణే వంటి నగరాల్లో పెరుగుతున్న ఇళ్ల అద్దెలను దృష్టిలో ఉంచుకుని హెచ్‌ఆర్‌ఏ మినహాయింపు పరిమితిని విస్తరించే ప్రతిపాదన 'డ్రాఫ్ట్ ఇన్‌కమ్ టాక్స్ రూల్స్ 2026'లో చోటు చేసుకుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై వంటి మెట్రో నగరాల్లో నివసించే ఉద్యోగులు తమ బేసిక్ శాలరీలో 50 శాతం వరకు హెచ్‌ఆర్‌ఏ మినహాయింపును పొందగలుగుతున్నారు. అయితే టెక్నాలజీ పరంగా వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలు ఇంకా నాన్‌మెట్రో కేటగిరీలోనే ఉండటంతో అక్కడి ఉద్యోగులు కేవలం 40 శాతం వరకు మాత్రమే మినహాయింపును పొందుతున్నారు. తాజా ప్రతిపాదన అమల్లోకి వస్తే బెంగళూరు, హైదరాబాద్, పూణే, అహ్మదాబాద్ నగరాలను కూడా 50 శాతం హెచ్‌ఆర్‌ఏ మినహాయింపు పరిధిలోకి తీసుకురానున్నారు. దీంతో పాత పన్ను విధానాన్ని ఎంచుకునే మధ్యతరగతి ఉద్యోగులకు పన్ను భారం గణనీయంగా తగ్గి, చేతికి వచ్చే జీతం పెరిగే అవకాశం ఉంది.అయితే ఈ సౌకర్యం కొత్త పన్ను విధానం ను ఎంచుకున్న వారికి వర్తించదు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 10 కింద హెచ్‌ఆర్‌ఏ మినహాయింపు లభిస్తుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనపై తుది నిర్ణయం తీసుకున్న తర్వాత అధికారికంగా అమలు తేదీ ప్రకటించే అవకాశం ఉంది.

## భారత మార్కెట్లోకి రానున్న 5 విద్యుత్ కార్లు..




న్యూఢిల్లీ ఫిబ్రవరి 11, మన గళం : దేశీయ వాహన రంగంలో విద్యుత్ వాహనాల వినియోగం వేగంగా పెరుగుతోంది. ఇంధన ధరలు పెరుగుతుండటం, పర్యావరణానికి అనుకూలమైన వాహనాలపై ప్రజల్లో అవగాహన పెరగడం వల్ల కార్ల తయారీ సంస్థలు కొత్త విద్యుత్ కార్లను వరుసగా మార్కెట్లోకి తీసుకురావడానికి సిద్ధమవుతున్నాయి. త్వరలో విడుదల కానున్న ఐదు విద్యుత్ కార్లు మంచి ప్రయాణ దూరం, ఆధునిక సౌకర్యాలతో వినియోగదారులను ఆకట్టుకోనున్నాయి. మారుతి సుజుకి సంస్థ తన తొలి విద్యుత్ కారుగా ఈ విటారాను 2026లో విడుదల చేయనుంది. రెండు రకాల బ్యాటరీ సామర్థ్యాలతో రానున్న ఈ కారు ఒక్కసారి ఛార్జ్ చేస్తే గరిష్ఠంగా 543 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదని సంస్థ పేర్కొంది. భద్రతా ప్రమాణాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి రూపొందిస్తున్నారు. టాటా సంస్థ పంచ్ విద్యుత్ కారు నవీకరించిన రూపాన్ని ఫిబ్రవరి 20న విడుదల చేయనుంది. రెండు బ్యాటరీ ఎంపికలతో రానున్న ఈ చిన్న ఎస్‌యూవీ ఒకసారి ఛార్జ్ చేస్తే సుమారు 265 కిలోమీటర్ల నుంచి 365 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదని సమాచారం. టాటా సియెర్రా కూడా పూర్తిగా విద్యుత్ రూపంలో తిరిగి రానుంది. రెండు బ్యాటరీ ఎంపికలతో వచ్చే ఈ కారు అన్ని చక్రాలకు శక్తి అందించే విధానంతో రూపొందించబడుతోంది. లోపలి భాగంలో ఆధునిక సాంకేతిక సౌకర్యాలు ఉండనున్నాయి.

టయోటా అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా కూడా త్వరలో మార్కెట్లోకి రానుంది. రెండు బ్యాటరీ ఎంపికలతో వచ్చే ఈ కారు గరిష్ఠంగా 543 కిలోమీటర్ల వరకు ప్రయాణించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. రెండు విధాల డ్రైవ్ ఎంపికలతో వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది.

కియా సంస్థ కూడా సైరోస్ వాహనానికి విద్యుత్ రూపాన్ని తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. నగర వినియోగానికి అనుకూలంగా రూపొందించే ఈ కారు మధ్యస్థ బ్యాటరీ సామర్థ్యంతో రానుంది. మొత్తం మీద, రాబోయే ఈ కొత్త విద్యుత్ కార్లతో దేశీయ మార్కెట్లో పోటీ మరింత పెరిగే అవకాశం ఉంది. తక్కువ నిర్వహణ ఖర్చు, ఎక్కువ ప్రయాణ దూరం కారణంగా విద్యుత్ వాహనాలపై ప్రజల ఆసక్తి మరింత పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## అమల్లోకి కొత్త ఆధార్ నిబంధనలు.. కీలక మార్పులు ఇవే

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11,మన గళం : దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఉపయోగిస్తున్న ఆధార్ కార్డు నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఆధార్ వినియోగాన్ని మరింత సురక్షితంగా, సులభంగా మార్చే లక్ష్యంతో ప్రత్యేక గుర్తింపు ప్రాధికార సంస్థ పలు కొత్త నియమాలను అమల్లోకి తీసుకువచ్చింది. ఆధార్‌ను తరచుగా ఉపయోగించే వారు ఈ మార్పులపై అవగాహన కలిగి ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. బయోమెట్రిక్ వివరాల నవీకరణ తప్పనిసరి గత పది సంవత్సరాలుగా వేలిముద్రలు, కంటి గుర్తింపు వివరాలను నవీకరించని వారు తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని స్పష్టం చేశారు. పాత బయోమెట్రిక్ వివరాలు సరిపోక ధృవీకరణలో సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే 15 సంవత్సరాలు పూర్తైన పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు మళ్లీ నమోదు చేయించడం అవసరం. ముఖ గుర్తింపు విధానం విస్తరణ

ఇప్పటివరకు వేలిముద్రలు, కంటి గుర్తింపుపై ఆధారపడిన ధృవీకరణ విధానానికి తోడు ముఖ గుర్తింపు విధానాన్ని విస్తరించారు. ముఖ్యంగా వృద్ధులు, శారీరక శ్రమ చేసే కార్మికులకు ధృవీకరణలో ఎదురయ్యే సమస్యలను తగ్గించేందుకు ఈ మార్పు తీసుకువచ్చారు. దీంతో ఆధార్ ధృవీకరణ ప్రక్రియ మరింత వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# నటి నుంచి డాక్టర్






హైదరాబాద్, ఫిబ్రవరి 11 :మనగళం: టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీలీల తన జీవితంలో మరో కీలక ఘట్టాన్ని పూర్తి చేసుకుంది. వెండితెరపై వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆమె, ఇప్పుడు అధికారికంగా డాక్టర్ శ్రీలీలగా మారింది. మెడికల్ విద్యలో భాగంగా ఎంబీబీఎస్ డిగ్రీను విజయవంతంగా పూర్తిచేసిన శ్రీలీల, తాజాగా జరిగిన కాన్వొకేషన్ కార్యక్రమంలో మెడిసిన్ పట్టాను అందుకుంది. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల నుంచి శు భాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

నటిగా బిజీ షెడ్యూల్ మధ్య కూడా చదువును కొనసాగించడం సులభం కాదని తెలిసినా, లక్ష్యంపై దృష్టి పెట్టి శ్రీలీల కృషి చేసింది. గత ఏడాది చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, షూటింగ్‌ల మధ్య దొరికిన సమయాన్ని చదువుకు కేటాయిస్తూ మెడికల్ విద్యను పూర్తి చేసింది. ఆమె క్రమశిక్షణ, పట్టుదల ఇప్పుడు యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.

శ్రీలీల తన తల్లి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణలతను స్ఫూర్తిగా తీసుకుని మెడిసిన్ వైపు అడుగులు వేసినట్లు గతంలో పలుమార్లు తెలిపింది. చిన్నతనంలో తన కుటుంబంలో జరిగిన ఆరోగ్య సమస్యలు చూసిన తర్వాత వైద్యురాలిగా సేవ చేయాలన్న కోరిక తనలో పెరిగిందని ఆమె చెప్పింది. ఆ లక్ష్యాన్ని నేడు సాధించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని సమీప వర్గాలు వెల్లడిస్తున్నాయి. సినిమాల్లో విజయవంతమైన కెరీర్‌ను కొనసాగిస్తూ చదువును కూడా సమానంగా ముందుకు తీసుకెళ్లడం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఒక వైపు స్టార్ హీరోయిన్‌గా రాణిస్తూ, మరోవైపు మెడికల్ డిగ్రీ సాధించడం అరుదైన విషయం అని సినీ ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. భవిష్యత్తులో నటిగా కొనసాగుతూనే వైద్య సేవలు కూడా అందించాలన్న శ్రీలీల సంకల్పం అభిమానుల్లో మరింత గౌరవాన్ని పెంచుతోంది.

# వాలెంటైన్స్ డే స్పెషల్

**– 25 ఏండ్ల తర్వాత 'మనసంతా నువ్వే' రీ-రిలీజ్**




హైదరాబాద్, ఫిబ్రవరి 11,మనగళం: టాలీవుడ్ లవర్ బాయ్‌గా గుర్తింపు పొందిన దివంగత నటుడు ఉదయ్ కిరణ్ కెరీర్‌లో క్లాసిక్ హిట్‌గా నిలిచిన 'మనసంతా నువ్వే' చిత్రం మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. విడుదలై 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సూపర్ హిట్ ప్రేమకథా చిత్రాన్ని వాలెంటైన్స్ డే స్పెషల్‌గా ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా రీ-రిలీజ్ చేయాలని మేకర్స్ నిర్ణయించారు. ప్రేమకథల అభిమానులకు ఈ వార్త ప్రత్యేక ఆకర్షణగా మారింది.

ఎం.ఎస్. రాజు నిర్మాణంలో, వి.ఎన్. ఆదిత్య దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం విడుదలైన సమయంలో భారీ విజయాన్ని సాధించడంతో పాటు ఉదయ్ కిరణ్‌ను స్టార్ హీరోగా నిలబెట్టింది. స్వచ్ఛమైన ప్రేమకథ, భావోద్వేగాలకు దగ్గరగా ఉండే కథనం, హృద్యమైన పాటలతో ఈ సినిమా ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించింది. ఇప్పుడు అదే మ్యాజిక్‌ను మళ్లీ వెండితెరపై చూపించేందుకు నిర్మాతలు నిరంజన్ రెడ్డి, చైతన్యా రెడ్డి, రఘురామ్ రెడ్డి, రవికాంత్ రెడ్డి సంయుక్తంగా రీ-రిలీజ్ చేస్తున్నారు.

రీ-రిలీజ్ సందర్భంగా ఉదయ్ కిరణ్ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన మేనకోడలు మహతి మాట్లాడుతూ, సినిమా విడుదలైనప్పుడు తనకు కేవలం రెండు నెలల వయస్సు మాత్రమేనని, ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాత తన మామయ్య సినిమాను థియేటర్‌లో చూడటం ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోందని తెలిపింది. మరోవైపు మేనల్లుడు తేజ స్పందిస్తూ, అప్పట్లో తాను చిన్నవాడినని, ఇప్పుడు కూడా ప్రేక్షకులు ఉదయ్ కిరణ్‌పై చూపిస్తున్న ప్రేమ చూసి గర్వంగా ఉందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులంతా కలిసి ఈ సినిమాను థియేటర్‌లో చూసి ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటామని చెప్పారు.

రీమా సేన్, తనూ రాయ్ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి ఆర్.పి. పట్నాయక్ అందించిన సంగీతం అప్పట్లో పెద్ద హిట్‌గా నిలిచింది. ఇప్పటికీ 'మనసంతా నువ్వే' పాటలు ప్రేమికుల ప్లేలిస్ట్‌లో ప్రత్యేక స్థానం దక్కించుకున్నాయి. నేటి తరం ప్రేక్షకులకు ఒక స్వచ్ఛమైన ప్రేమకథను మరోసారి పరిచయం చేస్తూ, వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమా థియేటర్లలో మళ్లీ సందడి చేయనుంది.

# విజయ్ దేవరకొండ రష్మిక మందన్న పెళ్లి ఉదయ్‌పూర్‌లో..? రిసెప్షన్ సంగతేంటి?



హైదరాబాద్, ఫిబ్రవరి 11 :మనగళం: టాలీవుడ్‌లో అత్యంత పాపులర్ జంటలలో ఒకటిగా గుర్తింపు పొందిన విజయ్ దేవరకొండ రష్మిక మందన్న పెళ్లి వార్తలు మరోసారి సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఈ ఇద్దరూ ప్రేమలో ఉన్నారనే ప్రచారం సోషల్ మీడియాలో తరచూ వినిపిస్తుండగా, తాజాగా వీరి వివాహంపై కొత్తగా ఊహాగానాలు మొదలయ్యాయి. కలిసి పలు సినిమాల్లో నటించిన తర్వాత వీరి మధ్య సన్నిహిత్యం పెరిగి, అది ప్రేమగా మారిందని అభిమానులు భావిస్తున్నారు. ఇటీవల ఈ జంట సైలెంట్‌గా ఎంగేజ్మెంట్ కూడా చేసుకున్నారనే వార్తలు ప్రచారంలోకి రావడంతో పెళ్లి ఎప్పుడు జరుగుతుందన్న ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఒక ప్రైవేట్ ప్యాలెస్‌లో వీరి వివాహం జరగనుందని టాక్ వినిపిస్తోంది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే ఈ వేడుకకు హాజరవుతారని సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రస్తుతం ఇద్దరూ తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెళ్లి కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

వివాహం అనంతరం మార్చి 4న హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో గ్రాండ్ రిసెప్షన్ నిర్వహించే ఆలోచనలో ఉన్నారని సమాచారం. ఈ వేడుకకు టాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్ హీరోలు, దర్శకులు, నిర్మాతలు హాజరయ్యే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. అభిమానులు కూడా ఈ ఈవెంట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

విజయ్ దేవరకొండ రష్మిక మందన్న జంట ఇప్పటికే 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' చిత్రాల్లో కలిసి నటించి మంచి కెమిస్ట్రీతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమాల తర్వాత వీరి ఆన్‌స్క్రీన్ జోడీకి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పడింది. ప్రస్తుతం మరోసారి ఈ జంట 'రణబలి' అనే ప్రాజెక్ట్‌లో కలిసి నటించబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పెళ్లి తర్వాత కొంత విరామం తీసుకుని తిరిగి షూటింగ్‌లలో పాల్గొననున్నారని కూడా వార్తలు వినిపిస్తున్నాయి.

అయితే ఇప్పటివరకు ఈ పెళ్లి విషయంపై విజయ్ దేవరకొండ లేదా రష్మిక మందన్న నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఇది నిజమేనా? లేక కేవలం సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న రూమరేనా? అన్నది అధికారిక క్లారిటీ వచ్చిన తర్వాతే తేలాల్సి ఉంది.



# తెలుగు తెరపై అందమైన వారసత్వం : ఐశ్వర్య అర్జున్

హైదరాబాద్, ఫిబ్రవరి 11 :మనగళం: సినీ పరిశ్రమలో స్టార్ హీరోల వారసులు హీరోలుగా ఎంట్రీ ఇవ్వడం కొత్త విషయం కాదు. అయితే స్టార్ హీరోల కూతుళ్లు హీరోయిన్‌గా రంగప్రవేశం చేయడం గతంలో చాలా అరుదుగా కనిపించేది. కాలం మారడంతో ఇప్పుడు సీనియర్ హీరోల కుమార్తెలు కూడా నటనపై ఆసక్తి చూపుతూ వెండితెరపై తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ముందుకు వస్తున్నారు. అలాంటి వారిలో ఇప్పుడు యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ కూడా చేరింది.ఐశ్వర్య అర్జున్ ఇప్పటికే 2013లోనే సినీ రంగంలో అడుగుపెట్టినప్పటికీ, తన కెరీర్‌ను ఆ స్థాయిలో కొనసాగించలేదు. తమిళం, కన్నడ భాషల్లో కొన్ని చిత్రాలు చేసిన ఆమె, ఇప్పుడు 'సీతా పయనం' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నెల 14న విడుదల కానున్న ఈ చిత్రంపై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. టైటిల్ నుంచే ఒక స్వచ్ఛమైన ప్రేమకథ అనే భావన ప్రేక్షకుల్లో కలిగిస్తోంది.

ఈ చిత్రానికి అర్జున్ స్వయంగా దర్శకత్వం వహించడం విశేషంగా మారింది. తండ్రి దర్శకత్వంలో ప్రేమకథా చిత్రంలో నటించడం ఒకవైపు సవాలుగా ఉన్నప్పటికీ, ఆయనను దర్శకుడిగా భావిస్తూ ఈ సినిమా చేసినట్లు ఐశ్వర్య తెలిపింది. అర్జున్ కూడా ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కథ, పాత్రల రూపకల్పనలో కసరత్తు చేసినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.

గ్లామర్ పరంగా ఐశ్వర్యకు మంచి మార్కులు పడుతున్నాయని ఇప్పటికే టాక్ వినిపిస్తోంది. ఇక నటన పరంగా ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. 'సీతా పయనం' సినిమాతో ఐశ్వర్య అర్జున్ తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకుంటుందా లేదా అన్నది విడుదల తర్వాతే తేలనుంది.



# టీ20 ప్రపంచకప్‌లో టీమిండియాకు ఎదురుదెబ్బ.. ఆసుపత్రిలో అభిషేక్ శర్మ



ఢిల్లీ, ఫిబ్రవరి 11 :మనగళం:టీ20 ప్రపంచకప్‌లో భాగంగా గురువారం నమీబియాతో జరగనున్న మ్యాచ్‌కు ముందు భారత జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ పొట్టలో ఇన్ఫెక్షన్ కారణంగా ఆసుపత్రిలో చేరడంతో, ఈ మ్యాచ్‌కు అతడు దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కడుపు నొప్పితో బాధపడుతున్న అభిషేక్‌ను సోమవారం ఢిల్లీలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా, మంగళవారం అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ప్రాక్టీస్ సెషన్‌కు కూడా హాజరు కాలేదు. అభిషేక్ శర్మ ఆరోగ్య పరిస్థితిపై జట్టు సహాయక కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో స్పందిస్తూ, అతడు పొట్టలో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లు వెల్లడించారు. వైద్య పరీక్షల నివేదికలు వచ్చిన తర్వాతే నమీబియాతో మ్యాచ్‌లో అతడి లభ్యతపై తుది నిర్ణయం తీసుకుంటామని జట్టు యాజమాన్యం తెలిపింది. యూఎస్ఏతో జరిగిన తొలి మ్యాచ్‌లోనే జ్వరంతో బాధపడుతూ బరిలోకి దిగిన అభిషేక్ డకౌట్ అయ్యాడు. అనంతరం ఫీల్డింగ్‌కు కూడా రాలేదు. ఇక ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో, ఫిబ్రవరి 18న నెదర్లాండ్స్‌తో కీలక మ్యాచ్‌లు ఉండటంతో, అతడి విషయంలో ఎలాంటి రిస్క్ తీసుకోకుండా విశ్రాంతినివ్వాలనే ఆలోచనలో టీమ్ మేనేజ్‌మెంట్ ఉన్నట్లు సమాచారం. అభిషేక్ గైర్హాజరీతో ఓపెనర్‌గా సంజూ శాంసన్‌కు అవకాశం దక్కే అవకాశాలు ఉన్నాయి. మంగళవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో ఇషాన్ కిషన్‌తో కలిసి సంజూ ఎక్కువ సమయం బ్యాటింగ్ చేయడం గమనార్హం. బుధవారం సాయంత్రం జరిగే చివరి ప్రాక్టీస్ తర్వాత తుది జట్టుపై స్పష్టత రానుంది.

# భారత్‌పాక్ మ్యాచ్ ఎఫెక్ట్..

– కొలంబోకు విమాన టిక్కెట్లు మూడింతలు



కొలంబో, ఫిబ్రవరి 11 :మనగళం: టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఈ నెల 15న కొలంబో వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య జరిగే హై వోల్టేజ్ మ్యాచ్ ప్రభావం ప్రయాణ రంగంపై స్పష్టంగా కనిపిస్తోంది. ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు అభిమానులు భారీగా కొలంబోకు వెళ్లేందుకు సిద్ధమవుతుండటంతో విమాన టిక్కెట్ ధరలు అమాంతం పెరిగాయి. ముంబైకొలంబోముంబై రూట్‌లో విమాన టిక్కెట్ ధర నిన్న ఉదయం రూ.60,000గా ఉండగా, ప్రస్తుతం మరింత పెరిగినట్లు సమాచారం. ముంబై నుంచి కొలంబోకు ఎకానమీ క్లాస్ టిక్కెట్ ధర సుమారు రూ.60,000 ఉండగా, ప్రీమియం ఎకానమీ ధర రూ.84,000 వరకు చేరుకుంది. శ్రీలంక ఎయిర్‌లైన్స్‌లో బిజినెస్ క్లాస్ టిక్కెట్లు రూ.1.34 లక్షల వరకు పలుకుతున్నాయి. సాధారణంగా రూ.30,000 పరిధిలో ఉండే ఢిల్లీకొలంబో టిక్కెట్ ధర ప్రస్తుతం రూ.90,000కు పెరగడం గమనార్హం. బిజినెస్ క్లాస్ టిక్కెట్ ధరలు రూ.1.92 లక్షల నుంచి రూ.2.25 లక్షల వరకు చేరుకున్నాయి. భారత్‌పాక్ మ్యాచ్‌పై భారీ ఆసక్తి ఉండటంతో డిమాండ్ ఒక్కసారిగా పెరగడం దీనికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. మొదట భారత్‌తో మ్యాచ్ ఆడబోమని ప్రకటించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, పలు దఫాల చర్చల అనంతరం మ్యాచ్‌కు అంగీకరించడంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. దీంతో విమాన టిక్కెట్లతో పాటు కొలంబోలో హోటల్ ధరలు కూడా భారీగా పెరిగాయి. ఫిబ్రవరి 14, 15 తేదీల్లో త్రీ స్టార్, ఫైవ్ స్టార్ హోటళ్లలో డబుల్ బెడ్ రూమ్ ధరలు రూ.1.05 లక్షల నుంచి రూ.1.06 లక్షల వరకు ఉండగా, సాధారణ రోజుల్లో ఇవి రూ.40,000 నుంచి రూ.50,000 మధ్యలోనే ఉంటాయి.

# ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్ జోరు.. అగ్రస్థానాల్లో అభిషేక్, వరుణ్



దుబాయ్, ఫిబ్రవరి 11 :మనగళం: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) విడుదల చేసిన తాజా టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు. బ్యాటర్ల జాబితాలో భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, బౌలర్ల విభాగంలో వరుణ్ చక్రవర్తి నంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. బ్యాటర్ల జాబితాలో అభిషేక్ శర్మ 909 పాయింట్లతో తొలి స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్ ఆటగాడు ఫిల్ సాల్ట్ రెండో స్థానంలో, పాకిస్థాన్ బ్యాటర్ సాహిబ్జాదా ఫర్హాన్ మూడో స్థానంలో కొనసాగుతున్నారు. భారత వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ఏడు స్థానాలు మెరుగుపరుచుకుని 25వ ర్యాంకుకు చేరుకోవడం విశేషం. బౌలర్ల విభాగంలో వరుణ్ చక్రవర్తి అగ్రస్థానంలో కొనసాగుతుండగా, పాకిస్థాన్ బౌలర్ అబ్రార్ అహ్మద్ రెండో స్థానంలో ఉన్నాడు. శ్రీలంక ఆల్‌రౌండర్ వనిందు హసరంగ ఒక స్థానం ఎగబాకి ఐదో ర్యాంకుకు చేరాడు. భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ మూడు స్థానాలు మెరుగుపరుచుకుని 11వ స్థానంలో నిలిచాడు. టీ20 ప్రపంచకప్‌లో ఒమన్‌పై అద్భుత ప్రదర్శన చేసిన జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా, పాకిస్థాన్ ఆటగాడు సైమ్ అయూబ్‌ను వెనక్కి నెట్టి ఆల్‌రౌండర్ల జాబితాలో తిరిగి నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. బౌలింగ్‌లో కట్టుదిట్టంగా రాణించడంతో పాటు బ్యాటింగ్‌లోనూ జట్టుకు కీలక పాత్ర పోషించిన రజా మరోసారి తన సామర్థ్యాన్ని చాటుకున్నాడు.

# టీ20 వరల్డ్ కప్‌లో డబుల్ సూపర్ ఓవర్ థ్రిల్లర్..



అహ్మదాబాద్, ఫిబ్రవరి 11 :మనగళం: టీ20 ప్రపంచకప్‌లో క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించిన అరుదైన పోరులో దక్షిణాఫ్రికా జట్టు అద్భుత విజయాన్ని అందుకుంది. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫలితం కోసం ఏకంగా రెండు సూపర్ ఓవర్లు అవసరమవగా, చివరికి రెండో సూపర్ ఓవర్‌లో 5 పరుగుల తేడాతో సఫారీలు విజయం సాధించాయి. చివరి బంతి వరకు సాగిన ఈ ఉత్కంఠభరిత పోరు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేసింది. మ్యాచ్ టైగా ముగియడంతో సూపర్ ఓవర్‌కు దారితీసింది. తొలి సూపర్ ఓవర్‌లో ఆఫ్ఘనిస్థాన్ 17 పరుగులు చేయగా, ఛేదనలో దక్షిణాఫ్రికాకు చివరి బంతికి 6 పరుగులు అవసరమయ్యాయి. ఈ సమయంలో ట్రిస్టన్ స్టబ్స్ సిక్సర్ బాదడంతో స్కోర్లు సమమయ్యాయి. దీంతో మ్యాచ్ రెండో సూపర్ ఓవర్‌కు వెళ్లింది. రెండో సూపర్ ఓవర్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా వికెట్ నష్టపోకుండా 23 పరుగులు చేసింది. డేవిడ్ మిల్లర్ వరుస సిక్సర్లతో జట్టుకు భారీ స్కోరు అందించాడు. అనంతరం 24 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘనిస్థాన్ తరఫున రహ్మానుల్లా గుర్బాజ్ హ్యాట్రిక్ సిక్సర్లతో మ్యాచ్‌ను చివరి బంతి వరకు తీసుకెళ్లాడు. అయితే చివరి బంతికి భారీ షాట్‌కు ప్రయత్నించి మిల్లర్‌కు క్యాచ్ ఇవ్వడంతో ఆఫ్ఘన్ పోరాటం ముగిసింది. అంతకుముందు జరిగిన ప్రధాన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 6 వికెట్లకు 187 పరుగులు చేసింది. క్వింటన్ డికాక్ (59), ర్యాన్ రికెల్టన్ (61) అర్ధ సెంచరీలతో రాణించారు. లక్ష్య ఛేదనలో ఆఫ్ఘనిస్థాన్ కూడా 187 పరుగులకే ఆలౌట్ కావడంతో మ్యాచ్ టైగా ముగిసింది. గుర్బాజ్ (84) అద్భుతంగా పోరాడినప్పటికీ జట్టును గెలిపించలేకపోయాడు. ఈ మ్యాచ్ టీ20 క్రికెట్ చరిత్రలో గుర్తుండిపోయే థ్రిల్లర్‌గా నిలిచింది.

# ఇండియాతో మ్యాచ్‌కు ఒప్పుకున్న పాక్‌పై హర్భజన్ సెటైర్లు



కొలంబో, ఫిబ్రవరి 11 :మనగళం: టీ20 వరల్డ్ కప్‌లో అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న భారత్‌పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయంపై టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొదట భారత్‌తో మ్యాచ్ ఆడబోమని ప్రకటించి, తర్వాత మళ్లీ అంగీకరించడం పాక్ వైఖరిపై ప్రశ్నలు రేపుతోందని ఆయన అన్నారు. టోర్నమెంట్ ప్రారంభం కాకముందే ఈ మ్యాచ్‌పై తీవ్ర చర్చలు సాగాయి. రాజకీయ ఉద్రిక్తతలు, బోర్డు స్థాయి ప్రకటనలతో ఉత్కంఠ పెరిగింది. అయితే ఐసీసీ జోక్యంతో టోర్నమెంట్ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 15న మ్యాచ్ ఆడేందుకు పాకిస్థాన్ అంగీకరించింది. ఈ నిర్ణయంపై స్పందించిన హర్భజన్ సింగ్, “రోజుకో మాట, గంటకొక స్టేట్‌మెంట్ ఎందుకు? ఇంత ఓవరాక్షన్ అవసరమా?” అంటూ ఎద్దేవా చేశారు. భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టమని, ఆ విషయం పీసీబీకి బాగా తెలుసని వ్యాఖ్యానించారు. భారత్‌పై ఆధారపడకుండా పాకిస్థాన్ క్రికెట్ కొనసాగడం కష్టమని, కానీ భారత్ మాత్రం ఎప్పుడూ పాక్‌పై ఆధారపడదని అన్నారు. ప్రస్తుతం భారత జట్టు మంచి ఫామ్‌లో ఉండగా, పాకిస్థాన్‌పై ఒత్తిడి ఎక్కువగా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఫిబ్రవరి 15న జరిగే ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌పై ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# టీ20 వరల్డ్ కప్‌లో ఆసీస్‌కు షాక్.. గాయంతో కెప్టెన్ మార్ష్ ఔట్



కొలంబో, ఫిబ్రవరి 11:మనగళం: టీ20 ప్రపంచకప్‌లో టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టుకు టోర్నీ ప్రారంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్ ప్రాక్టీస్ సమయంలో గాయపడి కీలక మ్యాచ్‌కు దూరమయ్యాడు. గజ్జల్లో బంతి బలంగా తగలడంతో అతనికి అంతర్గత రక్తస్రావం జరిగినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ఈ గాయంతో ఐర్లాండ్‌తో జరిగే మ్యాచ్‌కు మార్ష్ అందుబాటులో లేడు. అతని స్థానంలో ట్రావిస్ హెడ్ తాత్కాలిక కెప్టెన్‌గా జట్టును నడిపిస్తున్నాడు. మార్ష్‌కు తీవ్రమైన నొప్పి ఉండడంతో కొంతకాలం విశ్రాంతి అవసరమని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. వైద్యుల సూచనల మేరకు అతని తిరిగి రాకపై నిర్ణయం తీసుకోనున్నారు. ముందుజాగ్రత్త చర్యగా స్టాండ్‌బై ప్లేయర్‌గా ఉన్న స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్‌ను శ్రీలంకకు రావాల్సిందిగా జట్టు యాజమాన్యం సూచించింది. అవసరమైతే అతన్ని జట్టులో చేర్చే అవకాశం ఉంది. ఇప్పటికే హేజిల్‌వుడ్, పాట్ కమిన్స్ వంటి కీలక బౌలర్లు గాయాలతో దూరంగా ఉండగా, ఇప్పుడు కెప్టెన్ మార్ష్ గాయం ఆస్ట్రేలియా జట్టుకు ఆందోళన కలిగిస్తోంది. అయితే మరోవైపు పేసర్ నాథన్ ఎల్లిస్ గాయం నుంచి కోలుకుని ఐర్లాండ్‌తో మ్యాచ్‌కు సిద్ధమవడం ఆసీస్‌కు కొంత ఊరటనిచ్చే అంశంగా మారింది. టోర్నీ ఆరంభ దశలోనే కీలక ఆటగాళ్లు గాయపడటం ఆస్ట్రేలియా అవకాశాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.